తెలంగాణా రాష్ట్రంలో

# మూడేళ్ళలో 2,993 మంది రైతుల బలవన్మరణాలు
# గ్రామీణ వ్యవసాయరంగ సంక్షోభానికి ప్రతిబింబం

గ్రామీణ అభివృద్ధికి, వ్యవసాయ అభివృద్ధికి ఒక సమగ్ర విధానమంటూ లేకుండానే

# గడిచిన టి.ఆర్.ఎస్. మూడేండ్ల పాలన
# (2014-2017)

## వ్యవసాయ రంగ స్థితిపై ఒక పరిశీలన

**రైతు స్వరాజ్య వేదిక, తెలంగాణా రైతు జే.ఏ.సి**
రాష్ట్ర కమిటీలు

మరిన్ని వివరాలకు:
కె. రవి, ఫోన్: 9912928422, నవీన్ ఫోన్ : 9160309301
e-mail: ravi@csa-india.org

## తెలంగాణా రాష్ట్రంలో గ్రామీణ సామాజిక స్థితి - 2011 గణాంకాలు

| | | |
|---|---|---|
| 1. | తెలంగాణా రాష్ట్రంలో గ్రామ పంచాయితీలు | 8,687 |
| 2. | తెలంగాణా రాష్ట్రంలో రెవెన్యూ గ్రామాలు | 10,434 |
| 3. | తెలంగాణా రాష్ట్రంలో నివాస గ్రామాలు | 9,834 |
| **జనాభా :** | | |
| 4. | తెలంగాణా రాష్ట్రంలో కుటుంబాలు | 83,03,612 |
| 5. | తెలంగాణా రాష్ట్రంలో జనాభా | 3,50,03,674 |
| 6. | తెలంగాణా రాష్ట్రంలో పురుషులు | 1,76,11,633 |
| 7. | తెలంగాణా రాష్ట్రంలో స్త్రీలు | 1,73,92,041 |
| 8. | తెలంగాణా రాష్ట్రంలో గ్రామీణ జనాభాలో పిల్లలు (0–6 సు॥లు) | 23,69,374 |
| 9. | తెలంగాణా రాష్ట్రంలో గ్రామీణ జనాభాలో 60 సం॥ దాటిన వారు | 23,28,371 |
| **గ్రామీణ జనాభా :** | | |
| 10. | తెలంగాణా రాష్ట్రంలో గ్రామీణ జనాభా | 213,95,009 |
| 11. | తెలంగాణా రాష్ట్రంలో గ్రామీణా జనాభా శాతం | 91.12 శాతం |
| 12. | తెలంగాణా రాష్ట్రంలో గ్రామీణ జనాభాలో పురుషులు | 1,07,04,993 |
| 13. | తెలంగాణా రాష్ట్రంలో గ్రామీణ జనాభాలో స్త్రీలు | 1,06,90,016 |
| **దళితులు :** | | |
| 14. | తెలంగాణా రాష్ట్రంలో దళిత జనాభా | 54,08,800 |
| 15. | తెలంగాణా రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో దళిత జనాభా | 40,72,243 |
| 16. | తెలంగాణా రాష్ట్రంలో సాగుదారులుగా వున్న దళితులు | 3,33,869 |
| 17. | తెలంగాణా రాష్ట్రంలో వ్యవసాయ కూలీలుగా వున్న దళితులు | 15,85,090 |
| **ఆదివాసీలు :** | | |
| 18. | తెలంగాణా రాష్ట్రంలో గిరిజన జనాభా | 32,86,928 |
| 19. | తెలంగాణా రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో గిరిజన జనాభా | 28,30,039 |
| 20. | తెలంగాణా రాష్ట్రంలో సాగుదారులుగా వున్న గిరిజనులు | 5,67,260 |
| 21. | తెలంగాణా రాష్ట్రంలో వ్యవసాయ కూలీలుగా వున్న గిరిజనులు | 9,01,532 |
| **కమతాలు - విస్తీర్ణం :** | | |
| 22. | తెలంగాణా రాష్ట్రంలో 1/2 హెక్టారులోపు కమతాలు | 20,35,040 |
| 23. | తెలంగాణా రాష్ట్రంలో 0.5 నుండి 1 హెక్టారులోపు కమతాలు | 14,05,047 |
| 24. | తెలంగాణా రాష్ట్రంలో 1 నుండి 2 హెక్టార్లలోపు కమతాలు | 13,27,362 |
| 25. | తెలంగాణా రాష్ట్రంలో 2 నుండి 3 హెక్టార్లలోపు కమతాలు | 4,52,687 |
| 26. | తెలంగాణా రాష్ట్రంలో 3 నుండి 4 హెక్టార్లలోపు కమతాలు | 1,50,238 |
| 27. | తెలంగాణా రాష్ట్రంలో 4 నుండి 5 హెక్టార్లలోపు కమతాలు | 80,182 |
| 28. | తెలంగాణా రాష్ట్రంలో 5 నుండి 7.5 హెక్టార్లలోపు కమతాలు | 65,869 |
| 29. | తెలంగాణా రాష్ట్రంలో 7.5 నుండి 10 హెక్టార్ల లోపు కమతాలు | 20,752 |
| 30. | తెలంగాణా రాష్ట్రంలో 10 నుండి 20 హెక్టార్ల లోపు కమతాలు | 13,684 |
| 31. | తెలంగాణా రాష్ట్రంలో 20 కంటే ఎక్కువ హెక్టార్ల కమతాలు | 2,091 |
| 32. | తెలంగాణా రాష్ట్రంలో మొత్తం కమతాలు | 55,53,982 |
| 33. | తెలంగాణా రాష్ట్రంలో సాగు భూమి విస్తీర్ణం (హెక్టార్లు) | 61,96,826 |
| 34. | తెలంగాణా రాష్ట్రంలో 5 ఎకరాల లోపు వున్న కమతాల శాతం | 85.9 |
| 35. | తెలంగాణా రాష్ట్రంలో 5 ఎకరాలపైన వున్న కమతాల శాతం | 18.2 |

# మూడేళ్ళలో 2,993 మంది రైతుల బలవన్మరణాలు

## గ్రామీణ వ్యవసాయరంగ సంక్షోభానికి ప్రతిబింబం

## గ్రామీణ అభివృద్ధికి, వ్యవసాయ అభివృద్ధికి ఒక సమగ్ర విధానమంటూ లేకుండానే

# గడిచిన టి.ఆర్.ఎస్. మూడేండ్ల పాలన - ఒక పరిశీలన

తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమమే చారిత్రాత్మకమైనది. లక్షలాది మంది ప్రజలు నిరంతరాయంగా, సుదీర్ఘ కాలం పాటు, వివిధ రూపాలలో సాగించిన ఉద్యమమిది. ఈ ఉద్యమ క్రమమంతా ప్రజల ఆశలు, ఆకాంక్షలతో నిండిపోయింది. అనేక త్యాగాలూ ఆ ఆకాంక్షలతోనే జరిగాయి. చివరికి రాష్ట్రం సాధించుకున్నారు ప్రజలు. ఈ మొత్తం ప్రక్రియలో ప్రజలూ, ప్రజా సంఘాలూ, ప్రజా సంఘాల, పార్టీల ఉమ్మడి వేదికగా తెలంగాణా జే.ఏ.సీ, విడిగా వివిధ రాజకీయ పార్టీలూ భాగం పంచుకున్నాయి. అన్ని వర్గాల ప్రజలూ, ఒకే గొంతుతో, ఒకే నినాదంతో ఉద్యమం సాగించిన ఫలితమే తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం.

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2 – 2014)కు ముందే రాష్ట్రంలో ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికలలో తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ (టి.ఆర్.ఎస్ పార్టీ) విజయం సాధించింది. 2014 జూన్ 2 నుండీ రాష్ట్రం ఉనికిలోకి వచ్చింది. కే.సి.ఆర్ ముఖ్యమంత్రిగా టి.ఆర్.ఎస్. పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరిచింది. 2017 జూన్ 2 నాటికి ఈ పార్టీ ప్రభుత్వ పాలనకు మూడేండ్లు నిండాయి.

తెలంగాణా ప్రజలకు సంబంధించినంత వరకూ ఈ మూడేండ్ల పాలన అత్యంత కీలకమైనది. ఉద్యమ కాలంలో వ్యక్తమైన తమ ఆకాంక్షలు, ఎన్నికల సమయంలో టి.ఆర్.ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు ఈ మూడేండ్లలో అమలయ్యాయా? లేదా? అని ప్రతి రంగానికీ సంబంధించిన ప్రజలు తరచి చూసుకోవాల్సిన సందర్భమిది.

3 ఏళ్ళ పరిపాలనా మధ్య కాలంలో ముఖ్యమంత్రీ, మంత్రులూ చేసే వాగాడంబర ప్రకటనలూ, ఆయా రంగాల సమీక్షల సందర్భంగా చేసే వ్యాఖ్యలూ ఏ రోజూ ఒక రూపు సంతరించుకుని ప్రజల ముందుకురావు. వాటికి సంబంధించి నిర్దిష్ట ప్రణాళికలూ, జీవోలూ, నిధుల కేటాయింపులూ, విడుదలలూ ప్రత్యేకంగా కనపడవు. లేదా ఎన్నికల ప్రణాళికలో చేసిన అనేక వాగ్ధానాల గురించి పూర్తిగా మరిచిపోయి, తమవైన స్వంత ప్రయోజనాలతో కూడిన కొత్త కార్యాచరణతో పాలకులు ముందుకు రావచ్చు. నిధుల విడుదల కూడా వాటి కోసం భారీగా వుండొచ్చు. కంపనీలూ, కాంట్రాక్టర్లూ, స్వార్ధ పూరిత రాజకీయ, ప్రజాప్రతినిధులూ, ఈ ఎజెండాను బలంగా ముందుకు తోయవచ్చు. మాటల గారడీతో, ప్రజలను మభ్యపెడుతూ, కార్యాచరణ మాత్రం పై శక్తుల ప్రయోజనాలకనుగుణంగా సాగించవచ్చు. ఇందులో స్వంత కుటుంబ సభ్యుల వ్యాపార, ఆర్థిక ప్రయోజనాలూ ముడిపడి వుండవచ్చు.

అందుకే వ్యవసాయరంగానికి, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి టి.ఆర్.ఎస్. పార్టీ "ఎన్నికల ప్రణాళిక 2014"ను ప్రాతిపదికగా చేసుకుని సమీక్ష చేయడానికి ప్రయత్నిస్తున్నాం.

**ప్రధాన సమస్యలు పట్టించుకోని ప్రణాళిక:**

ఈ సందర్భంగా, ఒక్క మాట చెప్పుకోవాలి. తెలంగాణా రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతుల (5 ఎకరాల లోపు) కమతాలు 85.9 శాతంగా వున్నాయి. నికర సాగునీరు అందుబాటులో వున్న భూమి విస్తీర్ణం చాలా తక్కువ. వర్షాధార వ్యవసాయ భూములు ఎక్కువ. మరీ ముఖ్యంగా గత 10 సంవత్సరాలలో రాష్ట్రంలో భూ యజమాన్యంలో విపరీతమైన మార్పులు వచ్చాయి. సన్న, చిన్న కారు రైతుల చేతులలోని భూమి వేగంగా జారిపోతూ వుంది. వ్యవసాయేతర ఆదాయాలు ఉన్న వాళ్ళు పెద్ద ఎత్తున గ్రామీణ ప్రాంతాలన్నిటా వ్యవసాయ భూములు కొంటున్న పరిస్థితి వున్నది.

దీని వల్ల కౌలు రైతుల సంఖ్య అన్ని జిల్లాలలోనూ గణనీయంగా పెరుగుతున్నది. కానీ వీరిని గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చే ప్రక్రియ సరిగ్గా నడవడం లేదు. వ్యవసాయ రంగ కార్యకలాపాలలో మహిళల పాత్ర పెరుగుతున్నా, వారిని రైతులుగా గుర్తించే ప్రక్రియ జరగడం లేదు. రాష్ట్రంలోని అటవీ ప్రాంతాలలో ఆదివాసీలు పోడు వ్యవసాయం చేసుకుంటున్నా, వారి

భూములకు అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఎ) ప్రకారం పట్టాలు ఇవ్వడం గానీ, వారిని రైతులుగా గుర్తించి సహాయం అందించడంగానీ జరగడం లేదు.

భూమిలేని నిరుపేద దళితులకు అసైన్డ్ చేసిన భూముల అభివృద్ధికి పెద్దగా సహాయం అందక పోవడం వల్ల, వారు తమ భూములను సాగు చేసుకోలేక పోతున్నారు. పైగా ప్రాజెక్టులు, సాగునీటి ప్రాజెక్టుల పేరుతో ఈ అసైన్డ్ భూములను ప్రభుత్వం వెనుకకు తీసుకుంటున్నది.

టి.ఆర్.ఎస్. పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఈ అంశాలేమీ ప్రస్తావనకే రాలేదు. ఈ వాస్తవ స్థితిని ప్రణాళిక గుర్తించనే లేదు. వీటికి సంబంధించి నిర్దిష్ట హామీలు ఇవ్వనే లేదు. అంటే తెలంగాణా వ్యవసాయ రంగంలో కీలకమైన అంశాలను, ఆయా సామాజిక వర్గాలను ఆ పార్టీ అసలు పట్టించుకోనేలేదని అర్థమవుతుంది. మరీ ముఖ్యంగా 60 శాతం గ్రామీణ జనాభా నిరక్ష రాశ్యులు, నిపుణత లేని గ్రామీణ యువత, విద్యార్థులలో కూడా 10వ తరగతి లోపు 30 శాతం డ్రాపవుట్స్‌తో నిండి వున్న స్థితిలో వ్యవసాయ రంగాన్ని, ఆహార భద్రతకూ, జీవనోపాధికీ కీలకమైనదిగా గుర్తించి, ఇందుకోసం ఒక సమగ్ర వ్యవసాయ విధానాన్ని ప్రకటించవలసి వుంటుంది. అమలు చేయవలసి వుంటుంది. దీర్ఘకాల దృష్టిలో చేయవలసిన ఈ అంశాన్ని గురించి, ఎన్నికల ప్రణాళికలో మాట మాత్రం కూడా లేదు.

గత 3 సంవత్సరాలలో తెలంగాణా రైతు జే.ఏ.సి, ఇతర రైతు సంఘాలు ఈ విషయాన్ని పదే పదే ప్రస్తావించి, ప్రభుత్వం ముందు పెడుతున్నా, ప్రభుత్వం మౌనంగా వుంటున్నది. తెలంగాణా విద్యావంతుల వేదిక, తెలంగాణా రైతు జే.ఏ.సి సంయుక్తంగా, రైతుల బలవన్మరణాలపై రాష్ట్ర హైకోర్టులో నడుస్తున్న కేసులో ఇంప్లీడ్ అయ్యాయి.

ఆ సందర్భంగా రైతాంగం పక్షాన, ఒక వివరమైన నోట్‌ను కోర్టు ముందు వుంచాయి. వాదనలు విన్న కోర్టు, కేసు వేసిన వాళ్ళందరితోనూ చర్చించమని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ఆదేశం మేరకు, వ్యవసాయశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్ని రైతు సంఘాలతో చర్చించింది. ఆ సందర్భంగా అనేక విలువైన సూచనలు రైతు సంఘాలు చేశాయి. ప్రభుత్వం వాటన్నింటినీ కోర్టు ముందు వుంచింది. వాటిని పరిశీలించిన కోర్టు, ఈ సూచనలను అమలు చేసి, ప్రభుత్వం కోర్టు ముందు జవాబు ఇవ్వాలని ఆదేశించింది. కానీ 2 సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం నుండి ఎటువంటి జవాబు లేదు. సూచనలను అమలు చేసిందీ లేదు. కోర్టు ఆదేశంతో ఒక్కసారి తప్ప ప్రభుత్వం వ్యవసాయరంగ సమస్యలపై సంబంధిత వర్గాలతో చర్చించడమే లేదు. ముఖ్యమంత్రినీ, వ్యవసాయ మంత్రినీ, ఎన్నిసార్లు అపాయింట్‌మెంట్ కోరినా, రైతు సంఘాలకు సమయం ఇవ్వరు. చర్చించరు. ఈ నేపధ్యంలో సమావేశాలు, దీక్షలు, ప్రెస్‌మీట్ల ద్వారా తప్ప, నేరుగా రైతాంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళే అవకాశమే లేకుండా పోయింది. ఈ స్థితిలో, రాష్ట్ర ప్రభుత్వం, సన్న, చిన్నకారు రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర వ్యవసాయ విధానం తెస్తుందని ఆశించడం అత్యాశే అవుతుంది.

## వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసే టి.ఆర్.ఎస్. ఎన్నికల ప్రణాళికలోని ముఖ్యాంశాలు - అమలుతీరు

## 1. షెడ్యూల్ కులాల సంక్షేమం

**ప్రణాళిక:**

"భూమిలేని ప్రతి ఎస్.సి. కుటుంబానికి మూడెకరాలు సాగుకు యోగ్యమైన భూవసతి కల్పించబడుతుంది. సాగుకు కావాల్సిన నీరు, కరెంటు, విత్తనాలు, మొదటి ఏడాదికి కావాల్సిన పెట్టుబడి తదితర సదుపాయాలన్నీ ప్రభుత్వం అందిస్తుంది. పంటల బీమా పథకం అమలు చేస్తుంది. కుటుంబంలోని మహిళ పేరు మీద పట్టాయిస్తుంది".

**అమలు తీరు:**

2014-15 నుండీ 2016-17 వరకూ గత 3 సంవత్సరాలలో దళితులకు భూమి అందించే ప్రణాళిక ఈ క్రింది విధంగా అమలైంది.

**తెలంగాణా రాష్ట్రంలో దళితులకు భూమి కొనుగోలు పథకం అమలు తీరు (2014-15 నుండీ 2017 ఏప్రిల్ 25 వరకూ)**

| క్ర.సం | జిల్లా పేరు | 2014-15 (ఎకరాలు) | లబ్ధిదారులు | 2015-16 (ఎకరాలు) | లబ్ధిదారులు | 2016-17 (ఎకరాలు) | లబ్ధిదారులు | 2017-18 (ఎకరాలు) | లబ్ధిదారులు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | ఆదిలాబాద్ | 454.25 | 156 | 809.9 | 293 | 1,048.15 | 361 | 0 | 0 |
| 2. | కరీంనగర్ | 271.24 | 111 | 754.13 | 300 | 0 | 0 | 9.05 | 4 |
| 3. | ఖమ్మం | 59.38 | 22 | 90.16 | 33 | 115.18 | 41 | 20.07 | 9 |
| 4. | మహబూబ్‌నగర్ | 87.00 | 29 | 1,081.23 | 372 | 179.05 | 62 | 52.35 | 18 |
| 5. | మెదక్ | 575.35 | 234 | 679.21 | 314 | 159.12 | 59 | 3.00 | 1 |
| 6. | నల్లగొండ | 221.08 | 92 | 297.16 | 125 | 225.20 | 85 | 91.13 | 36 |
| 7. | నిజామాబాద్ | 167.27 | 59 | 666.34 | 273 | 450.12 | 208 | 24.25 | 9 |
| 8. | రంగారెడ్డి | 48.00 | 16 | 114.01 | 41 | 20.35 | 12 | 0 | 0 |
| 9. | వరంగల్ | 224.27 | 78 | 689.31 | 241 | 323.12 | 121 | 0 | 0 |
| | మొత్తం | **2,110.24** | **797** | **5,183.04** | **1,982** | **2,522.10** | **949** | **201.05** | **77** |

ఆధారం: IPLDS: cgg.gov.in ఆధారంగా

**దళిత కుటుంబాలకు భూమి నందించే ప్రక్రియ ఇదే విధంగా నడిస్తే, అనుకున్న లక్ష్యం చేరడానికి 300 సంవత్సరాలు పడుతుంది. పైగా కొనుగోలు చేస్తున్న చాలా భూములు సాగుకు యోగ్యంగా లేవు. సాగునీటి సౌకర్యం కూడా వుండడం లేదు. కొద్ది మంది తప్ప, అత్యధికులు ఈ భూములను సాగు చేసుకోలేక పోతున్నారు.**

## 2. రైతుల ఆత్మహత్యలు

"ఒక ప్రాంతం అభివృద్ధి చెందడానికి వ్యవసాయ అభివృద్ధి ప్రాతిపదిక" అని ప్రణాళిక స్పష్టంగా ప్రకటించింది. "తెలంగాణా వ్యతిరేక విధానాల వల్ల తెలంగాణా వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయి వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందనీ, ఈ పరిస్థితి నుంచి వ్యవసాయరంగాన్ని బయట పడేయాలని టి.ఆర్.ఎస్ గట్టి పట్టుదలతో వుందని" ప్రణాళిక పేర్కొంది.

**ప్రణాళిక:**

"రైతుల ఆత్మహత్యలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వారిని ఆయా పంటల నుంచి మళ్ళించేందుకు లేదా సమర్థవంతంగా పండించగలిగేందుకు వ్యవసాయ నిపుణుల ద్వారా సహాయాన్ని ప్రభుత్వం అంద చేస్తుంది. వ్యవసాయం గిట్టుబాటు అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకుంటుంది".

**అమలు తీరు:**

రైతుల బలవన్మరణాలు అత్యధికంగా జరుగుతున్న ప్రాంతాలు ఈ క్రింది విధంగా వున్నాయి. **రైతు స్వరాజ్య వేదిక** వివిధ పత్రికల నుండి సేకరించిన వివరాలివి.

## ముఖ్యమంత్రి నియోజకవర్గమే రైతు ఆత్మహత్యల కేంద్రం - 107 ఆత్మహత్యలు

### జూన్ 2, 2014 నుండీ జూన్ 1, 2017 వరకూ అసెంబ్లి, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా రైతు ఆత్మహత్యలు-2,993

**50 కంటే ఎక్కువ రైతు ఆత్మహత్యలు జరిగిన శాసనసభ స్థానాలు**

| క్ర.సం | ఎం.ఎల్.ఎ. నియోజకవర్గం | ఆత్మహత్యల సంఖ్య |
|---|---|---|
| 1. | గజ్వేల్ | 107 |
| 2. | జనగామ | 79 |
| 3. | హుస్నాబాద్ | 83 |
| 4. | మంథని | 76 |
| 5. | దుబ్బాక | 81 |
| 6. | పరకాల | 74 |
| 7. | నకిరేకల్ | 69 |
| 8. | నాగార్జునసాగర్ | 72 |
| 9. | మెదక్ | 64 |
| 10. | నాగర్‌కర్నూల్ | 63 |
| 11. | దేవరకొండ | 66 |
| 12. | బోథ్ | 61 |
| 13. | వికారాబాద్ | 58 |
| 14. | నర్సంపేట | 55 |
| 15. | మునుగోడు | 59 |
| 16. | ముదోల్ | 55 |
| 17. | చేవెళ్ళ | 52 |
| 18. | నల్గొండ | 51 |

**పార్లమెంటు నియోజక వర్గాల వారీగా రైతు ఆత్మహత్యలు**

| ఎం.పి. నియోజకవర్గం | ఆత్మహత్యల సంఖ్య |
|---|---|
| మెదక్ | 349 |
| భువనగిరి | 288 |
| నాగర్‌కర్నూల్ | 259 |
| అదిలాబాద్ | 258 |
| కరీంనగర్ | 266 |
| నల్గొండ | 269 |
| వరంగల్ | 215 |
| మహబూబాబాద్ | 222 |
| జహీరాబాద్ | 192 |
| చేవెళ్ళ | 174 |
| పెద్దపల్లి | 165 |
| మహబూబ్‌నగర్ | 142 |
| ఖమ్మం | 95 |
| నిజామాబాద్ | 85 |
| మల్కాజ్‌గిరి | 8 |

పట్టికను పరిశీలిస్తే ముఖ్యమంత్రిగారి స్వంత నియోజక వర్గమే రైతుల బలవన్మరణాలలో ప్రథమ స్థానంలో వుంది. ఆయన నిపుణుడైన రైతు కూడా. ఎకరానికి కోటి రూపాయల ఆదాయం అందించే ఆయన వ్యవసాయ క్షేత్రం కూడా ఈ నియోజక వర్గంలోనే వుంది. కానీ ఈ ప్రాంతంలోనే రైతుల బలవన్మరణాలు ఎందుకు ఎక్కువ జరుగుతున్నాయో ప్రభుత్వంలో చర్చా జరగలేదు. లోతైన అధ్యయనమూ జరగలేదు. రైతులను అప్పుల ఊబి నుండి బయట పడవేసేందుకు, వ్యవసాయాన్ని గిట్టుబాటు చేసేందుకు ఎటువంటి ప్రత్యేక ప్రయత్నాలూ ఈ ప్రాంతంలో జరగలేదు. అందుకే బలవన్మరణాలు కొనసాగుతున్నాయి. గత **3** సంవత్సరాలలో సుమారు **3** వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారంటే పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. మహిళా రైతుల ఆత్మహత్యలలో దేశంలోనే తెలంగాణా రాష్ట్రం ప్రథమ స్థానంలో వుంది. జరుగుతున్న ఆత్మహత్యలను గుర్తించకుండా, తోసి వేసే ధోరణి, గత ప్రభుత్వాల లాగానే ఈ ప్రభుత్వం కూడా కనపరుస్తున్నది. కేవలం **620** మందికే పరిహారం అందడం ఈ విషయాన్నే సూచిస్తున్నది.

# 3. రుణమాఫీ, పంట రుణాలు...

తెలంగాణా రాష్ట్రంలో 85 శాతం మంది రైతులు రుణాల ఊబిలో కూరుకుపోయి వున్నారని నేషనల్ శాంపుల్ సర్వే నివేదిక బయట పెట్టింది. రైతు కుటుంబ సగటు అప్పు 93,000 రూపాయలుగా వుందని కూడా చెప్పింది. ఈ నేపథ్యంలో టి.ఆర్.ఎస్. పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన రుణ మాఫీ హామీ రైతుల కష్టాలను తీరుస్తుందని చాలా మంది నమ్మారు.

**ప్రణాళిక:**

"రైతులందరికీ లక్ష రూపాయల రుణం మాఫీ చేయబడుతుంది"

**అమలు తీరు:**

ఈ వాక్యానికి ఎటువంటి ముందు మాటలూ, వెనక మాటలూ లేకపోవడం వల్ల అధికారంలోకి వచ్చిన టి.ఆర్.ఎస్. పార్టీ, ఈ హామీ పట్ల తనకిష్టమొచ్చినట్లుగా వ్యవహరించింది. మొదటి వెనకడుగు – ఈ రుణ మాఫీ అన్ని వ్యవసాయ రుణాలకూ కాదనీ, కేవలం పంట రుణాలకే వర్తిస్తుందని చెప్పడం. రెండవ వెనకడుగు – రుణమాఫీ మొత్తాన్ని 25 శాతం చొప్పున 4 సంవత్సరాలలో బ్యాంకులకు చెల్లిస్తానని చెప్పడం. మూడవ వెనకడుగు – ఈ ప్రక్రియలో రైతులపై పడే వడ్డీ భారాన్ని తానే చెల్లిస్తానని చెప్పినా, చెల్లించకపోవడం, నాల్గవ వెనకడుగు – పట్టాపాసు పుస్తకాలు లేవనే కారణంగానూ, ఇతర అనేక కారణాలతోనూ, అర్హులైన అనేక మందికి కూడా రుణమాఫీ చేయకపోవడం.

**రుణ మాఫీ అమలు తీరు (2014లో అంచనా - 17,000 కోట్లు)**

| సంవత్సరం | ఫేజ్ | చెల్లించినది (కోట్లలో) | లబ్దిదారులు |
|---|---|---|---|
| 2014–15 | తొలి విడత | 4,250.00 | 35,30,000 |
| 2015–16 | రెండవ విడత | 4,086.00 | – |
| 2016–17 | మూడవ విడత | 4,039.18 | – |
| 2017–18 | నాల్గవ విడత (ఇంకా చెల్లించలేదు) | 4,000.00 | – |
| **మొత్తం** | **4 విడతలలో** | **16,375.18** | |

టి.ఆర్.ఎస్. పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఈ హామీ ఇచ్చినప్పుడే, రైతు స్వరాజ్య వేదిక ఇది అమలు సాధ్యం కాని హామీ అని స్పష్టంగా ప్రకటించింది. నిధులు ఎక్కడి నుండి తెస్తారో స్పష్టంగా ప్రకటించకుండా, ఇటువంటి హామీలు ఇవ్వడం, అమలు చేయకుండా వుండడానికేనని చెప్పింది. ఆ మేరకు ఎలక్షన్ కమీషన్‌కు కూడా లేఖ రాసింది. గత 3 సంవత్సరాల రుణ మాఫీ అమలు తీరు చూస్తే, ఆ రోజు రైతు స్వరాజ్య వేదిక చెప్పినది అక్షరాలా నిజమని రుజువైంది.

బ్యాంకుల నుండి రుణాలు పొందలేక పోతున్న వాస్తవ సాగుదారులనేక మందికి ఈ రుణమాఫీ ఏ మాత్రం ఉపయోగపడలేదు. రుణ మాఫీకి అర్హత పొందిన గ్రామీణ రైతులకు కూడా ఈ రుణమాఫీ లాభం చేయలేకపోయింది. 3 సంవత్సరాల తర్వాత చూసుకుంటే అనేక మంది రైతులకు వడ్డీ భారానికి తోడు అప్పులూ మిగిలాయి. బ్యాంకులు రైతుల నుండి వడ్డీలను ముక్కుపిండి వసూలు చేశాయి. ఈ రుణమాఫీ మొత్తాలను ప్రతి సంవత్సరం జూన్ ప్రారంభంలోనే బ్యాంకులకు జమచేయకపోవడం వల్ల, రైతులు సీజన్‌కు అవసరమైన పంట రుణాలను సకాలంలో పొందలేక పోయారు. పైగా పంటల బీమా ప్రీమియం చెల్లింపు గడువుల లోపు రుణాలు అందకపోవడం వల్ల, రైతులు పంటల బీమా పరిధిలోకీ రాలేకపోయారు. పంట నష్టాలకు బీమానూ పొందలేక పోయారు.

**పంట రుణాల అమలు తీరు - సామాజిక, ఆర్థిక నివేదిక - 2017 మరియు ఎస్.ఎల్.బి.సి. నివేదిక**

| | | 2015–16 | | 2016–17 | |
|---|---|---|---|---|---|
| క్ర.సం. | అంశం | టార్గెట్ (కోట్లలో) | సాధించింది (కోట్లలో) | టార్గెట్ (కోట్లలో) | సాధించింది(కోట్లలో) (2016 సెప్టెంబర్ 30 నాటికి) |
| 1. | పంట రుణాలు + బంగారంపై రుణాలు | 2,78,000.20 | 23,400.30 | 29,001.40 | 13,089.00 |
| 2. | కాలిక రుణాలు | 7,493.30 | 8,791.50 | 9,202.80 | 1,160.40 |
| 3. | అనుబంధ రంగ రుణాలు | 2,357.80 | 1,995.70 | 2,708.40 | 1,619.58 |
| 4. | మొత్తం వ్యవసాయ రుణాలు | 37,652.20 | 34,187.50 | 41,012.60 | 20,290.04 |

**తెలంగాణా రాష్ట్రంలో కౌలు రైతుల గుర్తింపు కార్డుల స్థితి (2016 మే 1 నుండీ 2017 మే 23 నాటికి)**

| క్ర.సం | జిల్లా పేరు | అప్లికేషన్లు వచ్చినవి | మొత్తం సర్వే నంబర్లు | ఆమోదించిన సర్వే నంబర్లు | తిరస్కరించిన సర్వే నంబర్లు | పెండింగ్‌లోవున్న సర్వే నంబర్లు |
|---|---|---|---|---|---|---|
| 1 | ఆదిలాబాద్ | 511 | 772 | 222 | 15 | 535 |
| 2 | కామారెడ్డి | 7,289 | 18,122 | 4,470 | 3,339 | 10,313 |
| 3 | కరీంనగర్ | 1,760 | 4,139 | 778 | 1,259 | 2,102 |
| 4 | కుమరంభీం –ఆసిఫాబాద్ | 187 | 212 | 70 | 28 | 114 |
| 5 | ఖమ్మం | 2,757 | 6,986 | 1,069 | 871 | 5,046 |
| 6 | జగిత్యాల | 1,563 | 3,606 | 304 | 273 | 3,029 |
| 7 | జోగులాంబ – గద్వాల | 2 | 3 | 0 | 0 | 3 |
| 8 | జనగాం | 396 | 861 | 1 | 18 | 842 |
| 9 | జయశంకర్ –భూపాలపల్లి | 555 | 772 | 1 | 35 | 736 |
| 10 | నాగర్ కర్నూల్ | 1 | 2 | 0 | 0 | 2 |
| 11 | నిజామాబాద్ | 7,421 | 27,288 | 11,808 | 3,788 | 11,692 |
| 12 | నిర్మల్ | 113 | 150 | 22 | 46 | 82 |
| 13 | నల్గొండ | 755 | 2,289 | 306 | 934 | 1,049 |
| 14 | పెద్దపల్లి | 4,702 | 9,409 | 490 | 372 | 8547 |
| 15 | భద్రాద్రి – కొత్తగూడెం | 513 | 1,143 | 183 | 44 | 916 |
| 16 | మంచిర్యాల | 362 | 552 | 129 | 223 | 200 |
| 17 | మేడ్చల్ – మల్కాజ్‌గిరి | 0 | 0 | 0 | 0 | 0 |
| 18 | మెదక్ | 2,173 | 5114 | 19 | 0 | 5,095 |
| 19 | మహబూబ్‌నగర్ | 54 | 111 | 5 | 74 | 32 |
| 20 | మహబూబాబాద్ | 239 | 453 | 9 | 2 | 442 |
| 21 | యాద్రాద్రి – భువనగిరి | 242 | 870 | 120 | 101 | 649 |
| 22 | రంగారెడ్డి | 1 | 4 | 0 | 0 | 4 |
| 23 | రాజన్న – సిరిసిల్లా | 879 | 2,591 | 1,072 | 675 | 844 |
| 24 | వికారాబాద్ | 41 | 74 | 0 | 0 | 74 |
| 25 | వనపర్తి | 92 | 188 | 72 | 29 | 87 |
| 26 | వరంగల్ అర్బన్ | 740 | 1,879 | 6 | 0 | 1,873 |
| 27 | వరంగల్ రూరల్ | 615 | 1,579 | 231 | 450 | 898 |
| 28 | సంగారెడ్డి | 3,412 | 6,473 | 1,169 | 227 | 5,027 |
| 29 | సిద్దిపేట | 2,124 | 5,168 | 17 | 0 | 5,151 |
| 30 | సూర్యాపేట | 387 | 836 | 53 | 43 | 740 |
| 31 | హైదరాబాద్ | 0 | 0 | 0 | 0 | 0 |
| | **మొత్తం** | **39,886** | **1,01,646** | **22,626** | **12,896** | **66,124** |

ప్రభుత్వం విడుదల చేసిన సామాజిక, ఆర్థిక వేదిక 2017 ప్రకారం రాష్ట్రంలో 25 శాతం కుటుంబాలకు బ్యాంకు అకౌంట్లు లేవు. ఎస్.సి., ఎస్.టి. సామాజిక వర్గాలలో ఈ సంఖ్య అధికం. ఈ పరిస్థితి మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలలో ఎక్కువగా వుంది. 30 శాతం గ్రామీణ కుటుంబాలకు రుణ పరపతి లేదు. సంస్థాగత రుణాలు 45 శాతం కుటుంబాలకే అందుబాటులో వున్నాయి. వాణిజ్య బ్యాంకుల ద్వారా 16 శాతం, సహకార బ్యాంకుల ద్వారా 9.3 శాతం కుటుంబాలకు మాత్రమే రుణం దొరుకుతున్నది. వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పు చేస్తున్న కుటుంబాలు 50.6 శాతం. రుణ మొత్తంలో వీరు ఇస్తున్న అప్పులు 51 శాతం.

## తెలంగాణా రాష్ట్రంలో సంస్థాగత రుణాలు - వ్యవసాయ రంగం
## (ఎస్.ఎల్.బి.సి., తెలంగాణా - 30-9-2016 నాటికి రూపొందించిన నివేదిక)

1. రూరల్, సెమి అర్బన్, అర్బన్ ప్రాంతాల బ్యాంక్ బ్రాంచీలు ............ 3,693
2. మెట్రో నగర బ్యాంక్ బ్రాంచీలు ............ 1,566
3. మొత్తం బ్యాంకు బ్రాంచీలు ............ 5,259
4. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల బ్యాంకు డిపాజిట్ల అకౌంట్లు (మొత్తం)............ 3,56,45,102
(1,83,83,441 + 1,72,661,661)
5. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాలలో బ్యాంకు డిపాజిట్లు (లక్షలు) (29,80,450 + 4560123)............ 75,40,573
6. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల రుణ అకౌంట్లు (మొత్తం) (41,83,471 + 26,35,910)............ 68,19,381

| క్ర.సం. | విషయం | అకౌంట్లు | లక్షలలో | ఎన్.పి.ఎ. |
|---|---|---|---|---|
| 1. | 30–9–2016 నాటికి వున్న వ్యవసాయ రుణాల బకాయిలు | 58,50,230 | 64,70,750.08 | 7,39,940.89 |
| 2. | 2016 ఏప్రిల్ 1 నుండి 2016 సెప్టెంబర్ 30 మధ్య ఇచ్చిన అన్ని రకాల వ్యవసాయ రుణాలు | 24,02,030 | 20,29,004.66 | |
| 3. | 30–9–2016 నాటికి వున్న పంట రుణాల బకాయిలు | 41,08,067 | 24,71,505.05 | 2,23,491.37 |
| 4. | 2016 ఏప్రిల్ 1 సెప్టెంబర్ 30 మధ్య ఇచ్చిన పంట రుణాలు | 19,07,594 | 10,53,784.31 | |
| 5. | వ్యవసాయం కోసం బంగారం తాకట్టుతో ఇచ్చిన రుణాల బకాయిలు | 5,76,058 | 5,12,700.51 | 4,299.81 |
| 6. | 2016 ఏప్రిల్ 1 సెప్టెంబర్ 30 మధ్య బంగారంపై ఇచ్చిన రుణాలు | 2,64,952 | 2,54,221.25 | |
| 7. | వ్యవసాయ అనుబంధ రంగాల రుణ బకాయిలు | 2,97,922 | 5,76,338.27 | 1,19,371.56 |
| 8. | 2016 ఏప్రిల్ 1 సెప్టెంబర్ 30 మధ్య ఇచ్చిన అనుబంధ రుణాలు | 65713 | 1,61,958.18 | |
| 9. | చిన్న కారు రైతులకు ఇచ్చిన రుణాల బకాయిలు | 23,92,238 | 16,05,990.39 | 55,564.01 |
| 16. | సన్నకారు రైతులకు ఇచ్చిన రుణాల బకాయిలు | 12,97,637 | 8,94,332.54 | 56,371.31 |
| 17. | ఇతర వ్యక్తిగత రైతులకు ఇచ్చిన రుణాల బకాయిలు | 7,77,982 | 12,18,707.53 | 2,64,623.09 |
| 18. | కార్పోరేట్ రైతులకు / ఎఫ్.పి.ఓ.లకు / కంపనీలకు | 1,12,870 | 5,28,029.32 | 76,973.92 |
| 19. | కౌలు రైతులకు ఇచ్చిన రుణాల బకాయిలు | 18,911 | 17,737.67 | 2,571.42 |
| 20. | 2016 ఏప్రిల్ 1 సెప్టెంబర్ 30 మధ్య కౌలు రైతుల రుణాలు | 1,603 | 952.63 | |
| 21. | జె.ఎల్.జి.లకు / ఆర్.ఎం.జి.లకు ఇచ్చిన రుణాల బకాయి | 1,08,876 | 2,93,950.84 | 16,316.61 |
| 22. | కిసాన్ క్రెడిట్ కార్డు కింద ఇచ్చిన రుణాల బకాయి | 35,56,508 | 21,36,758.44 | 2,71,041.97 |
| 23. | పంట తాకట్టుతో ఇచ్చిన రుణాల బకాయి | 7,70,384 | 7,38,511.96 | 9,384.21 |

సాధారణంగా బ్యాంకులు వ్యవసాయదారులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. రైతులు బ్యాంకులకు రుణాలు తిరిగి చెల్లించడం లేదని బ్యాంకు అధికారులు ఆరోపిస్తుంటారు. అది వాస్తవం కాదని పై గణాంకాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ముఖ్యంగా పంట రుణాలుగా ఇచ్చిన ఎక్కువ భాగం రుణాలు వసూలు అవుతున్నాయనీ, ఇతర రంగాలకు ఇచ్చిన రుణాలలో ఎన్.పి.ఎ. ఎక్కువగా వుందనీ అర్థం అవుతుంది.

**2016 సెప్టెంబర్ 30 నాటికి బ్యాంక్ రుణాలు - యన్.పి.ఎ.లు**

| క్ర.సం. | విషయం | అకౌంట్లు | ఎన్.పి.ఎ. (లక్షలలో) |
|---|---|---|---|
| 1. | మొత్తం వ్యవసాయరంగ ఎన్.పి.ఏ.లు | 2,75,399 | 7,39,940.89 |
| 2. | పంట రుణాలలో ఎన్.పి.ఏ.లు | 1,68,934 | 2,23,491.37 |
| 3. | వ్యవసాయ అనుబంధ రంగాల ఎన్.పి.ఏ.లు | 26,791 | 72,227.64 |
| 4. | బంగారంపై ఇచ్చిన రుణాల యన్.పి.ఎ.లు | 4,999 | 4,299.81 |
| 5. | అగ్రో ప్రాసెసింగ్ యూనిట్లకు ఇచ్చిన రుణాల ఎన్.పి.ఎ.లు (100 కోట్ల వరకూ) | 581 | 55,491.52 |
| 6. | మైక్రో ఫైనాన్స్ సంస్థలకు ఇచ్చిన రుణాల ఎన్.పి.ఎ.లు | 212 | 81,882.56 |
| 7. | సూక్ష్మ వాణిజ్య సంస్థలకు (25 లక్షల వరకూ) | 74,483 | 59,228.50 |
| 8. | చిన్న వాణిజ్య సంస్థలకు (5 కోట్ల వరకూ) | 38,148 | 2,59,665.50 |
| 9. | మధ్య తరహా వాణిజ్య సంస్థలకు (10 కోట్ల వరకూ | 24,206 | 1,39,291.62 |
| 10. | పెద్ద పరిశ్రమలకు రుణాల బకాయిలు | 3,688 | 6,85,223.31 |

పంట రుణాల విషయంలో 2015-16లో బ్యాంకులు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరలేదు. అనుకున్న లక్ష్యంకంటే 4,400 కోట్ల పంట రుణాలను తక్కువగా ఇచ్చారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 35,30,000 మంది రుణ మాఫీకి అర్హత పొందారు. అంటే వీళ్లందరికీ ప్రతి సంవత్సరం మళ్ళీ పంట రుణాలు అందుతాయని ఆశిస్తాం. కానీ 2016-17 ఖరీఫ్‌లో సెప్టెంబర్ 30 నాటికి కేవలం 19,07,594 మందికే పంట రుణాలు అందాయి. మరో 2,64,952 మందికి బంగారం తాకట్టుపై రుణాలు ఇచ్చారు. 1,603 మంది కౌలు రైతులకు రుణాలు ఇచ్చారు. అంటే 21,74,149 మందికి మాత్రమే రుణాలు ఇచ్చారని అర్థం. 2016-17లో మొత్తం 29,001 కోట్లు పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రధాన పంట సీజన్ ఖరీఫ్‌లో కేవలం 13,089 కోట్లు రుణంగా ఇచ్చారంటే, 50 శాతం పంట రుణాలు కూడా రైతులకు అందలేదని అర్థమవుతుంది. వాస్తవానికి పంట రుణాలు జులై 30 లోపు అందితే మాత్రమే ఆయా రైతులు పంటల బీమా పథకానికి అర్హులవుతారు.

## 4. పంటల బీమా

**ప్రణాళిక:**

"ప్రస్తుత పంటల బీమా పథకం అశాస్త్రీయంగా వుంది. ప్రతి రైతుకు బీమా పథకం వర్తించే విధానం అమలు చేస్తుంది".

**అమలు తీరు:**

రాష్ట్ర స్థాయిలో పంటల బీమా పథకం అమలు తీరుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట చర్యలేమీ తీసుకోలేదు. గత సంవత్సరం ఖరీఫ్ నుండీ ప్రారంభించిన "ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం" రైతులకు ఏ మేలూ చేకూర్చ లేకపోయింది. ప్రైవేట్ బీమా కంపనీల దయా దాక్షిణ్యాలకు రైతులను వదిలేయడం తప్ప, రైతులకు మేలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించలేక పోయింది.

యన్.ఎ.ఐ.ఎస్, యం.యన్.ఎ.ఐ.ఎస్, డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్. పథకాల క్రింద 2015-16 నాటికి పంటల బీమా అమలు తీరును టేబుల్‌లో చూడవచ్చు.

బీమా కంపనీలు, వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ప్రీమియం చెల్లింపు గడుపు తేదీలు నిర్ణయించినా, (ముఖ్యంగా పత్తి విషయంలో) రాష్ట్ర ప్రభుత్వం, వాటిని ప్రభావితం చేసి, ఏ మార్పు చేయించలేకపోయింది. క్రాప్ కటింగ్ పరీక్షల విషయంలో, బీమా కంపనీల ఏజంట్లు, వ్యవసాయ విస్తరణ శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా ఏ చర్యా తీసుకోలేక పోయింది. గ్రామం, మండలం యూనిట్లుగా బీమాను వర్తింప చేసేటప్పుడు కూడా, కొన్ని మండలాలను కలిపి ఒక క్లస్టర్‌గా, పంట కోత పరీక్షల సగటును ప్రాతిపదికగా తీసుకుంటూ, రైతులకు పరిహారం ఇవ్వకుండా బీమా కంపనీలు పన్నాగాలు పన్నుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏ చర్యా తీసుకోలేకపోయింది. కౌలు రైతులకు కూడా పంటల బీమా వర్తింపచేయడానికి ఏ చర్యా తీసుకోలేదు.

**పంటల బీమా అమలు తీరు (2015-16 వరకు)**

| క్ర.సం. | అంశం | ఎన్.ఎ.ఐ.ఎస్. | ఎం.ఎన్.ఎ.ఐ.ఎస్ | డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్. |
|---|---|---|---|---|
| 1. | బీమా పరిధిలోకి వచ్చిన రైతులు | 12,88,046 | 9,18,835 | 1,65,399 |
| 2. | బీమా చేయించిన విస్తీర్ణం (హెక్టార్లు) | 15,34,584.11 | 12,55,672.01 | 1,73,376.73 |
| 3. | బీమా చేయించిన మొత్తం (లక్షలు) | 6,67,068.24 | 5,34,647.66 | 52,828.73 |
| 4. | రైతు చెల్లించిన ప్రీమియం (లక్షలు) | 17,540.79 | 12,079.71 | 2,617.15 |
| 5. | భారత ప్రభుత్వ వాటా (లక్షలు) | 785.44 | 3,003.94 | 1,308.57 |
| 6. | రాష్ట్ర ప్రభుత్వ వాటా (లక్షలు) | 785.44 | 3,003.94 | 1,308.57 |
| 7. | ప్రీమియం వసూలు చేసినది (లక్షలు) | 19,111.68 | 18,087.58 | 5,234.30 |
| 8. | చెల్లించాల్సిన క్లెయిముల మొత్తం | 4,914.60 | 6,285.71 | 1,164.66 |
| 9. | చెల్లించిన క్లెయిముల మొత్తం | 2,204.19 | 4,784 | 11,215.16 |
| 10. | లబ్ధి పొందిన రైతులు | 76,278 | 67,933 | 143,077 |

ఎన్.ఎ.ఐ.ఎస్. – జాతీయ పంటల బీమా పథకం

ఎం.ఎన్.ఎ.ఐ.ఎస్ – సవరించిన జాతీయ పంటల బీమా పథకం

డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్.– వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం

## 5. ప్రకృతి వైపరీత్యాలకు పరిహారం

**ప్రణాళిక:**

కరువు, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రస్తుతం అందిస్తున్న సహాయక పద్ధతి బాగా లేదు. తిరిగి పంటలు వేసుకోవడానికి సరిపడే విధంగా లేదు. ప్రస్తుతం అమలులో వున్న కరువు నిబంధనావళి (ఫామిన్‌కోడ్) బ్రిటీష్ కాలంలో రూపొందింది. దీనిని సమూలంగా మార్చి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు తీసుకునే కొత్త విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తుంది.

**అమలు తీరు:**

ఈ విషయంలో ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమైంది. పాత ఫామిన్ కోడ్ స్థానంలో కొత్తది రూపొందించేందుకు 2 సంవత్సరాల క్రితమే ఎం.సి.హెచ్.ఆర్.డి.కి బాధ్యత అప్పగించారు. అనేక చర్చల తర్వాత దానికి తుది రూపు కూడా వచ్చింది. ప్రభుత్వానికి కొత్త డ్రాఫ్ట్ ఏడాది క్రితమే అందినా ఇంత వరకూ ప్రభుత్వం దానికి బయట పెట్టలేదు. కారణం ఎవరికీ తెలియదు.

2014–15లో తీవ్ర కరువు పరిస్థితులు వున్నా, ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించలేదు. రైతులకు ఏ సహాయమూ అందలేదు. 2015–16లో చాలా ఆలస్యంగా కరువు మండలాలను ప్రకటించింది. కేంద్ర బృందం పరిస్థితిని పరిశీలించి వెళ్ళింది. కేంద్ర ప్రభుత్వం 2016లో సుమారు 712 కోట్ల సహాయాన్ని కూడా అందించింది. కానీ 2017 జనవరి వరకూ ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందలేదు.

2016 ఖరీఫ్ ప్రారంభంలోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితులు చాలా మండలాలలో ఏర్పడ్డాయి. రైతులు పంటలను నష్టపోయారు. కానీ సెప్టెంబర్ 3వ వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదైంది. దీనిని సాకుగా చూపి ప్రభుత్వం ఖరీఫ్ కాలంలో కరువు మండలాలను ప్రకటించలేదు. భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు కూడా ఏ సహాయమూ అందలేదు.

2016–17 రబీలో తీవ్ర వర్షాభావ పరిస్థితులేర్పడ్డాయి. 2016 అక్టోబర్ నుండీ 2017 మార్చి వరకూ తీవ్ర వర్షపాత లోటు ఏర్పడింది. రైతుల పంటలు ఎండిపోయాయి. దిగుబడులు గణనీయంగా పడిపోయాయి. కానీ ప్రభుత్వం రబీలోనూ కరువు మండలాలను ప్రకటించలేదు. 2017 ఏప్రిల్‌లో అక్కడక్కడా వడగండ్ల వానలకు రైతులు పంటలను నష్టపోయినా, వారికీ ఎటువంటి సహాయం అందలేదు.

పంటలు నష్టపోయిన సందర్భాలలో రైతులకు యుద్ధ ప్రాతిపదికన సహాయం అందించడానికి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులను కేటాయించడం లేదు. కరువు కాలంలో మంచినీళ్ళకు, పశుగ్రాసానికి కూడా ఏ ఏర్పాటూ చేయడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి ప్రకృతి వైపరీత్యాలు ఎంతగా కారణమో పట్టించుకోని ప్రభుత్వమూ అంతే కారణం.

# 6. భూముల సర్వే - సాదా బైనామా రెగ్యులరైజేషన్ అమలు తీరు

తెలంగాణాలో భూములు వేగంగా చేతులు మారి పోతున్నాయి. వ్యవసాయేతరులు వందల ఎకరాలను కొనుగోలు చేస్తున్నారు. భూ గరిష్ట పరిమితి చట్టాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. 2010–11లో కేంద్ర ప్రభుత్వం చేపట్టి, ప్రకటించిన కమతాల సంఖ్య, విస్తీర్ణానికి సంబంధించిన గణాంకాలకు కాలం చెల్లిపోయింది. చిన్న, సన్నకారు రైతులు భూములు కోల్పోయి నిరుపేదలుగా మారుతుంటే, వందల ఎకరాల నయా జమీందారులు పెరుగుతున్నారు.

**ప్రణాళిక:**

ప్రభుత్వం ప్రతీ 30 సంవత్సరాల కొకసారి భూముల సర్వే నిర్వహించాలి. కానీ 1940 నుంచీ ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వమూ భూముల సర్వే చేయలేదు. తెలంగాణాలో భూముల సర్వేను టి.ఆర్.ఎస్ ప్రాధాన్యాంశంగా చేపడుతుంది.

**అమలు తీరు:**

గత ప్రభుత్వాల లాగే ఈ ప్రభుత్వమూ మరో మూడేళ్ళు గడిపేయడం తప్ప దీని కోసం ఏ చర్యా చేపట్టలేదు. ధనవంతుల బినామీలను బయటపెట్టడం ఈ ప్రభుత్వానికి కూడా ఇష్టం లేకపోవచ్చు. సాదా బైనామాలను క్రమబద్ధీకరిస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఆ విషయంలో పెద్ద ముందడుగు లేమీ వేయలేదు. పైగా సాదా బైనామాలను వుపయోగించుకుని మల్లన్న సాగర్ కోసం భూములను లాక్కున్న సంఘటనలను మనం చూశాం.

**20-5-2017 నాటికి తెలంగాణా రాష్ట్రంలో భూ వివరాలు**

| | | |
|---|---|---|
| 1. | గ్రామీణ జిల్లాలు | 30 |
| 2. | మొత్తం సర్వే నంబర్లు | 1,63,43,767 |
| 3. | మొత్తం పట్టాదారులు | 83,32,203 |
| 4. | మొత్తం అనుభవ దారులు | 1,95,38,471 |
| 5. | మొత్తం విస్తీర్ణం (ఎకరాలు) | 2,28,07,131 |
| 6. | పట్టా భూముల విస్తీర్ణం (ఎకరాలు) | 1,71,13,730 |
| 7. | మొత్తం ప్రభుత్వ భూముల విస్తీర్ణం (ఎకరాలు) | 56,93,400.7 |
| | ఎ) అసైన్డ్ భూముల విస్తీర్ణం (ఎకరాలు) | 8,291.7525 |
| | బి) వక్ఫ్ భూముల విస్తీర్ణం (ఎకరాలు) | 13,627.161 |
| | సి) దేవాదాయ భూముల విస్తీర్ణం (ఎకరాలు) | 10,831.147 |
| | డి) ఇతర ప్రభుత్వ భూముల విస్తీర్ణం (ఎకరాలు) | 56,60,650.639 |

**20-5-2017 నాటికి సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం**

| | | |
|---|---|---|
| 1. | మొత్తం దరఖాస్తులు | 11,18,149 |
| 2. | సర్వే నంబర్లతో సహా మొత్తం దరఖాస్తులు | 15,61,761 |
| 3. | సర్వే నంబర్లుతో సహా పెండింగ్ దరఖాస్తులు | 3,283 |
| 4. | పరిశీలించిన దరఖాస్తులు (19–5–2017) | 15,58,305 |
| 5. | నోటీసులు జారీ చేసినవి (19–5–2017) | 13,95,854 |
| 6. | కంప్యూటర్‌లోకి అప్‌లోడ్ చేసినవి | 12,41,342 |
| 7. | ప్రాథమిక స్థాయిలోనే తిరస్కరించిన దరఖాస్తులు | 1,49,534 |
| 8. | ఆమోదించిన దరఖాస్తులు (19–5–2017) | 3,24,425 |
| 9. | చివరికి తిరస్కరించిన దరఖాస్తులు | 5,20,255 |
| 10. | మొత్తం ఆమోదించిన దరఖాస్తులు | 3,24,430 |
| 11. | మొత్త తిరస్కరించిన దరఖాస్తులు (7 + 9) | 6,69,789 |
| 12. | మొత్తం ఫారం XIII అప్‌లోడ్ చేసినవి | 2,53,310 |

**సాదా బైనామా:**

సాదా బైనామాను రెగ్యులరైజ్ చేసుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన అకాశాన్ని వినియోగించుకునేందుకు మొత్తం 11,18,149 దరఖాస్తులు రాగా, వాటిలో 6,69,789 దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు (70 శాతం). కేవలం 2,53,310 దరఖాస్తులకు సంబంధించి మాత్రమే ఫారం XIII ఆప్‌లోడ్ చేశారు. ఎందుకు ఇంత పెద్ద మొత్తంలో దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి? తిరస్కరణకు గురైన వారిలో నిరక్షరాశ్యులు, చట్టాల పట్ల, రూల్స్ పట్ల అవగాహన లేని పేదలు ఎందరు వున్నారో స్పష్టంగా తెలవదు. అటువంటి వారు వుంటే, వారి కేసులను ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించాలి.

('మా భూమి' వెబ్‌సైట్ ఆధారంగా)

## 7. గ్రీన్ హౌజ్ వ్యవసాయం:

**ప్రణాళిక:**

టి.ఆర్.ఎస్. ప్రభుత్వం తెలంగాణాలో గ్రీన్ హౌజ్ వ్యవసాయాన్ని విస్తృత స్థాయిలో ప్రోత్సహిస్తుంది. గ్రీన్ హౌజ్ కల్టివేషన్‌ను రైతులు అనుసరించడానికి 75 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందచేస్తుంది.

**అమలు తీరు:**

గ్రీన్‌హౌజ్ వ్యవసాయం పేరుతో ప్రోత్సహిస్తున్న పాలీహౌజ్‌లు తెలంగాణా వ్యవసాయ, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైనవి కావు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వీటి కోసం పెద్ద ఎత్తున నిధులను కేటాయిస్తూ వస్తున్నది. ఎకరానికి 30 నుండి 40 లక్షల ఖర్చుతో సాగించే ఈ పాలీ హౌజ్‌ల నిర్మాణ ప్రక్రియ, కొంత మంది ధనవంతులైన భూముల యజమానులు సబ్సిడీలను కొల్లగొట్టడానికి, కంపనీలు లాభాలు చేసుకోవడానికి తప్ప, రాష్ట్రంలో ప్రధానంగా వున్న సన్న, చిన్నకారు రైతులకు ఉపయోగపడేదేమీ కాదు.

ఈ పాలీ హౌజ్‌ల లబ్దిదారులు ఎవరు? అవి ఏ మేరకు ఉత్పత్తిని పెంచాయి? ఏ రైతులు లాభపడ్డారు? ఎన్నిటిలో ఏఏ పంటలు వేశారు? లాంటి విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం ఒక శ్వేత పత్రం ప్రకటించాలి.

**పాలీ హౌజ్‌లు - అమలు తీరు**

| సంవత్సరం | కేటాయింపు (కోట్లలో) | ఖర్చు (కోట్లలో) |
|---|---|---|
| 2014-15 | 250.00 | 31.28 |
| 2015-16 | 250.00 | 92.44 |
| 2016-17 | 150.44 | 100.44 |

## 8. సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా - తెలంగాణ

**ప్రణాళిక:**

తెలంగాణా భూముల గురించీ, వాతావరణం గురించీ, విత్తనోత్పత్తి గురించీ రాష్ట్ర ప్రభుత్వమే దేశమంతా విత్తనాలను అమ్మడం గురించీ, చాలా చాలా విషయాలను ప్రణాళికలో రాశారు.

**అమలు తీరు:**

ఇప్పటికీ విత్తనాల కోసం కంపనీల మీద ఆధారపడడం కనిపిస్తున్నది. ప్రైవేటు విత్తన కంపనీల యజమానులు ప్రభుత్వాధినేతలకు సన్నిహితంగా మెలగడం కనిపిస్తున్నది. కల్తీ విత్తనాలతో రైతులు ప్రతి సంవత్సరం నష్టపోవడం కనిపిస్తున్నది. ప్రతి సంవత్సరం సబ్సిడీ విత్తనాల ధరలు పెరగడం కనిపిస్తున్నది. 'సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా' అంటే ఇదేనా?

## 9. సాగునీరు - వ్యవసాయం

**ప్రణాళిక:**

"ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు, చెరువుల పునరుద్ధరణ, నదీ జలాలతో అనుసంధానం, పోలవరం డిజైన్ మార్పు కోసం పోరాటం".

**తెలంగాణా రాష్ట్రంలో సాగునీటి అందుబాటు స్థితి (సామాజిక, ఆర్థిక నివేదిక - 2017)**

| | | 2014-15 | | 2015-16 | |
|---|---|---|---|---|---|
| క్ర.సం. | సాగునీరు అందుబాటు దేని ద్వారా | విస్తీర్ణం (హెక్టార్లు) | స్థూల సాగునీటి విస్తీర్ణ శాతం | విస్తీర్ణం (హెక్టార్లు) (హెక్టార్లు) | స్థూల సాగునీటి విస్తీర్ణ శాతం |
| 1. | కాలువల ద్వారా | 2,43,000 | 9.61 | 61,000 | 3.01 |
| 2. | చెరువుల ద్వారా | 1,13,000 | 4.47 | 1,21,000 | 5.96 |
| 3. | బోరు బావుల ద్వారా | 14,19,000 | 560.11 | 11,93,000 | 58.83 |
| 4. | ఇతర బావుల ద్వారా | 6,97,000 | 27.56 | 6,12,000 | 30.18 |
| 5. | ఇతర వనరుల ద్వారా | 57,000 | 2.25 | 41,000 | 2.02 |
| | **అన్ని వనరుల ద్వారా** | **25,29,000** | **100.00** | **20,28,000** | **100.00** |

తెలంగాణా రాష్ట్రంలో సాగునీరు అందుబాటులో వున్న విస్తీర్ణం 2014-15లో 25,29,000 హెక్టార్లు కాగా, 2015-16లో 20,27,000 హెక్టార్లకు గణనీయంగా పండిపోయింది. నికర సాగు విస్తీర్ణం కూడా 2014-15లో 17,26,000 హెక్టార్ల నుండి 14,86,000 హెక్టార్లకు పడిపోయింది. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ పేరుతో ఎంత హడావిడి సాగించినా, చెరువుల కింద విస్తీర్ణం 8,000 హెక్టార్లు పెరగడం తప్ప మిగిలిన విషయాలలో పెరగకపోగా, విస్తీర్ణం గణనీయంగా తగ్గింది.

మిషన్ కాకతీయ క్రింద ప్రతి సంవత్సరం 9,300 చెరువులను బాగు చేయాలనుకున్నారు. ఫేజ్ 1లో (2015లో) 8,059 చెరువుల పనులు ప్రారంభించగా, పనులు పూర్తయ్యేందుకు దగ్గరలో వున్నాయి. ఫేజ్ 2లో (2016లో) 8,806 చెరువుల పనులు ప్రారంభించగా కేవలం 1,536 చెరువుల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. మిగిలినది జూన్ 2017 నాటికి పూర్తి అవుతాయని అంచనా వేశారు. 3వ దశ 2017 జనవరిలో ప్రారంభం అవుతుందని ప్రకటించినప్పటికీ ఇంత వరకు దాని ఊసే లేదు.

**సాగు నీటి ప్రాజెక్టులు - అమలు తీరు**

1. సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలమై పోతుందనీ, కరువు, కాటకాలు వుండవనీ, వ్యవసాయ రంగంలో ఆత్మహత్యలు వుండవనీ, వలసలు వుండవనీ, ప్రభుత్వాధినేతలు పదే పదే ప్రకటించే విషయాలు. సాగునీటి ప్రాజెక్టుల వ్యవహారం, పాలకుల తీరు చూస్తుంటే, 'జలయజ్ఞం' నుండి ఈ పాలకులు నేర్చుకున్నదేమీ లేదనిపిస్తుంది. అవినీతిని కొనసాగించడం తప్ప.
2. ఇష్టమొచ్చినట్లుగా డిజైన్లు రూపొందించడం, మార్చడం, నిధుల కేటాయింపులు పెంచేయడం, ప్రత్యామ్నాయాల గురించి చర్చించక పోవడం, బలవంతపు భూ సేకరణకు పాల్పడడం, పర్యావరణ, ఇతర అనుమతులు లేకపోయినా, కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి కొనసాగించడం లాంటివన్నీ, రైతులకు సాగునీరు అందించడం కాకుండా, ఇంకా ఏదో లక్ష్యం ప్రభుత్వాన్ని నడిపిస్తున్నదని అనిపిస్తున్నది. ఇతర అన్ని పథకాలకూ నిధులకు కోతపెట్టి, సాగునీరు, మిషన్ భగీరథ పేరుతో నిధులన్నీ మళ్ళించడం చూస్తుంటే, ప్రభుత్వానికి ప్రజల ఘోష వినిపించడం లేదని స్పష్టమవుతుంది.
3. 'మిషన్ కాకతీయ' మీద కూడా సమగ్ర సమీక్ష జరగవలసే వుంది. ఎన్ని చెరువులు నిజంగా పునరుద్ధరించబడ్డాయి? ఎన్ని ఎకరాలకు కొత్తగా సాగు నీరు అందింది? ఎన్.జి.ఆర్.ఐ. నివేదికలోని సాంకేతిక అంశాలు, మిషన్ కాకతీయ పథకాన్ని సమీక్షించడానికి వుపయోగించుకోవాల్సిన అవసరం లేదా? గ్రామీణ నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, పూర్తిగా యంత్రాలతో నడిచిన ఈ పథకం ఎవరికి ఎక్కువ మేలు చేసింది. ఇవన్నీ చర్చించాల్సిన అంశాలే.
4. గతంలో నిర్మించిన చెక్ డ్యాములు కానీ, కొత్తగా పునరుద్ధరించబడుతున్న చెరువులు కానీ, వేల కోట్లు గుమ్మరిస్తున్నా పూర్తి కాని ప్రాజెక్టులు గానీ, భూగర్భజలాలు అడుగంటి పోతుండడం వల్ల విఫలమవుతున్న బోర్లు గానీ, తెలంగాణా రైతులను కరువు బారిన పడకుండా కాపాడలేకపోతున్నాయి. ఎక్కడో ఆలోచనల్లోనే లోపముంది. అమలు తీరులోనే లోపముంది. క్షేత్ర స్థాయిలో వర్షపునీటిని వడిసి పట్టేందుకు ఏ ప్రయత్నమూ చేయకుండా చేసే ఏ భారీ పథకమైనా, కాంట్రాక్టర్లకు లాభాలను తెచ్చిపెడుతుందేమోకానీ, రైతులకు సుఖ సంతోషాలను కాదు.
5. తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ క్రమంలో అత్యంత తీవ్రంగా నష్టపోయింది పోలవరం ప్రాంత ఆదివాసీలు. టి.ఆర్.ఎస్. పార్టీ తన ఎన్నికల మానిఫెస్టోలో పోలవరం ప్రాజెక్టు డిజైన్ మార్పు కోసం కృషి చేస్తానని ప్రకటించినప్పటికీ తదనంతర కాలంలో అటువంటి ప్రయత్నాలేమీ సీరియస్‌గా కొనసాగించడం లేదు. ముంపు బాధిత ప్రజల ఘోషను ఏ మాత్రం టి.ఆర్.ఎస్. ప్రభుత్వం పట్టించుకోదనడానికి మల్లన్న సాగర్ విషయంలో నిరంకుశంగా వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం. 2013 భూ సేకరణ చట్టాన్ని పక్కన పెట్టి, 123 జీవో పేరుతో, అసెంబ్లీలో ఆమోదించిన కొత్త చట్టం పేరుతో రైతుల నుండి భూములను గుంజుకోవడానికి పరుగులు పెడుతున్న వైఖరిని చూస్తే, రాబోయే కాలంలో పోలవరం ముంపు బాధితుల కోసం ఈ ప్రభుత్వం ఏమీ చేయబోదని స్పష్టంగా అర్థమవుతుంది.

# 10. ఉపాధి హామీ పథకం - అమలు తీరు

తెలంగాణా రాష్ట్రం ప్రధానంగా వర్షాధార ప్రాంతం. ప్రధానంగా ఒక్క పంట కాలం మాత్రమే గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉ పాధిని కల్పించే పరిస్థితి వుంది. ఈ నేపథ్యంలో గ్రామీణ పేదలు ఆకలి చావుల బారిన పడకుండా, వలసలు పోకుండా కొంతైనా ఆపగలిగేది మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మాత్రమే.

గ్రామీణ కుటుంబాలకు 100 రోజుల పని (ఒక ఆర్థిక సంవత్సరంలో) ఒక హక్కుగా అందాలి. నిర్ణయించిన కనీస వేతనం కూడా పని చేసిన వ్యక్తులకు అందాలి. కానీ 2014-15 నుండీ 2016-17 వరకూ, సగటున కుటుంబానికి దొరికిన పని దినాలు 43 మాత్రమే. 194 రూ॥లు కనీస వేతనం అందాల్సి వుండగా అందిన సగటు వేతనం 133.26 రూ॥లు మాత్రమే. మొత్తం పని పొందిన కుటుంబాలు 25 లక్షలకు పైగా వుండగా 100 రోజుల పని పొందిన కుటుంబాలు 2 లక్షల 3 వేలు మాత్రమే. ఉపాధి హామీ వేతనాలు మస్టర్ క్లోజ్ అయిన 15 రోజులలోపే అదాల్సి వుండగా 95 శాతం పైగా అలా జరగడం లేదు. గ్రామీణ ప్రాంతంలోని అన్ని వర్గాల వారూ, ఎంతో కొంత ఆదాయాన్ని ఈ పథకం ద్వారా పొందుతున్నారు. కానీ ఈ పథకం సరిగ్గా అమలు కాకపోవడం వల్ల గ్రామీణ పేద కుటుంబాలకు హక్కుగా రావాల్సిన ఆదాయం రాకుండా పోతున్నది.

**తెలంగాణా రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం అమలు తీరు - 2014 ఏప్రిల్ నుండి 2017 మార్చి 31 వరకూ**

| క్ర.సం. | విషయం | 2014-15 | 2015-16 | 2016-17 |
|---|---|---|---|---|
| 1. | నడుస్తున్న పనులు | 5,66,189 | 8,31,876 | 11,11,689 |
| 2. | నడుస్తున్న పనులు విలువ (లక్షలు) | 8,62,248.41 | 12,80,225.31 | 14,09,080.34 |
| 3. | పూర్తయిన పనులు | 2,50,125 | 2,24,604 | 14,98,306 |
| 4. | పూర్తయిన పనుల విలువ (లక్షలు) | 1,01,225.61 | 1,55,458.40 | 15,49,196.21 |
| 5. | చెల్లించిన వేతనాలు (లక్షలు) | 1,21,230.90 | 1,77,958.28 | 1,42,263.98 |
| 6. | వినియోగించిన సామాను +నిపుణ వేతనాలు | 64,270.52 | 44,915.99 | 98,201.73 |
| 7. | పని పొందిన కుటుంబాలు | 24,71,120 | 25,42,266 | 25,30,408 |
| 8. | పని పొందిన వ్యక్తులు | 44,03,375 | 45,17,019 | 43,59,112 |
| 9. | పని పొందిన పురుషులు | 18,82,152 | 19,42,048 | 18,60,784 |
| 10. | పని పొందిన స్త్రీలు | 25,21,223 | 25,74,971 | 24,84,952 |
| 11. | పని పొందిన దళితులు | 10,22,725 | 10,52,779 | 9,88,463 |
| 12. | పని పొందిన గిరిజనులు | 8,37,389 | 817,563 | 7,89,785 |
| 13. | పని పొందిన వెనుకబడిన వర్గాల వారు | 22,69,736 | 2,3,65,618 | 22,83,718 |
| 14. | పని పొందిన మైనార్టీలు | 52,450 | 54,906 | 54,357 |
| 15. | పని పొందిన ఇతరులు | 2,21,074 | 2,26,153 | 2,42,789 |
| 16. | పని పొందిన వికలాంగులు | 63,327 | 63,572 | 60,328 |
| 17. | మొత్తం కల్పించిన పని దినాలు | 10,56,76,221 | 13,71,26,529 | 10,67,59,032 |
| 18. | వ్యక్తికి అందిన సగటు వేతనం | 114.72 | 129.78 | 133.26 |
| 19. | కుటుంబానికి కల్పించిన సగటు పని దినాలు | 42.76 | 53.94 | 42.19 |
| 20. | 100 రోజుల పని పొందిన కుటుంబాలు | 1,82,012 | 4,15,638 | 2,03,804 |
| 21. | 15 రోజుల లోపే వేతనాలు అందిన స్థితి | 4.75 | 6.54 | 3.82 |
| 22. | కూలీ వేతనం: మెటీరియల్ + నిపుణుల వేతనం | 65.35 : 34.65 | 79.85 : 20.15 | 59.16 : 40.84 |
| 23. | ఉపాధి హామీ పనికి నిర్ణయించిన కనీస వేతనం | 169 | 185 | 194 |
| 24. | రాష్ట్రంలో నమోదయిన శ్రమశక్తి సంఘాలు | 4,11,989 | 4,11,989 | 3,86,085 |
| 25. | రాష్ట్రంలో మొత్తం జాబ్ కార్డుల సంఖ్య | 54,28,900 | 56,04,253 | 53,18,805 |
| 26. | మొత్తం నివాస గ్రామాలు | 22,009 | 21,928 | 21,677 |
| 27. | గ్రామ పంచాయితీలు | 8,882 | 8,889 | 8,768 |

# 11. క్రాప్ కాలనీలు - మద్ధతు ధరలు

తెలంగాణా రాష్ట్రంలో చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనె గింజల పంటలు విస్తారంగా పండేవి. కానీ బీటీ పత్తి వచ్చాక, అనేక పంటల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయి, పత్తి విస్తరించింది. పత్తి విస్తీర్ణాన్ని తగ్గించి, ఇతర పంటలను ప్రోత్సహించాలంటే,ఆయా పంటలకు, ప్రభుత్వం మద్ధతు అందించవలసి వుంటుంది. కానీ 2016-17లో "పత్తి మానండి... ఇతర పంటలు వేయండి అని ప్రచారం చేసిన ప్రభుత్వం, రైతులు ముందడుగు వేసి, కంది, మిరప, ఇతర పంటల వైపు మళ్ళితే, ఆ రైతులకు మద్ధతు ధరలు ఇచ్చి ఆదుకునేందుకు ఏ ప్రయత్నమూ చేయలేదు.

పైగా ఎన్నికల ప్రణాళికలోనూ, ఆ తర్వాతా కూడా పదే పదే 'క్రాప్ కాలనీల' గురించి ప్రభుత్వం మాట్లాడుతూ వస్తుంది. దాని అర్ధమేమిటో ఎవరికీ తెలియదు. దాని కోసం ప్రత్యేక విధి విధానాలూ ఇప్పటి వరకూ ప్రకటించలేదు. రైతులు మార్కెట్ డిమాండ్ కనుగుణంగా పంటలు పండించాలని ప్రభుత్వం ప్రకటిస్తుంటుంది. కానీ, పత్తి మిరప, కంది విషయంలో ప్రభుత్వ మార్కెట్ ఇంటలిజెన్సీ బొక్క బోర్లా పడింది. పంటల మార్కెటింగ్ విషయంలో డబ్ల్యు.టి.ఓ. నిబంధనలనూ, అంతర్జాతీయ మార్కెట్ ఎగుడు దిగుడులనూ, భారతదేశ వ్యవసాయంపై ప్రభావం చూపుతున్న పంటల దిగుమతులనూ, కరువు, కాటకాలనూ, ఏ మాత్రం అధ్యయనం చేయకుండా, ప్రభుత్వం ఇచ్చే సలహాలు, రైతులను కోలుకోలేని దెబ్బతీస్తాయని తెలంగాణా రైతుల అనుభవాలు తెలియచేస్తున్నాయి. వద్దనుకున్న పత్తికి మద్ధతు ధరలు అందడం, కంది, మిరప, పసుపు, ఉల్లి, ఆలుగడ్డల ధరలు గణనీయంగా పడిపోవడం ప్రభుత్వపు వైఫల్యాలనే సూచిస్తున్నాయి.

**తెలంగాణా రాష్ట్రంలో ప్రధాన పంటల విస్తీర్ణం, సగటు దిగుబడులు, మార్కెట్లకు వచ్చినవి**

| సంవత్సరం | పంట | విస్తీర్ణం (ఎకరాలు) | ఎకరానికి సగటు దిగుబడి (కిలోలు) | మొత్తం ఉత్పత్తి అంచనా (క్వింటాళ్ళు) | ప్రభుత్వ మార్కెట్లకు వచ్చిన పంట (క్వింటాళ్ళు) | మొత్తం ఉత్పత్తిలో మార్కెట్లకు వచ్చిన పంట శాతం |
|---|---|---|---|---|---|---|
| 2014 | పత్తి | 4232500 | 432 | 18,284,400 | 1776175.18 | 9.71% |
| 2015 | పత్తి | 4432500 | 414 | 18,350,550 | 2557170.21 | 13.94% |
| 2016 | పత్తి | 2660000 | 429.6 | 11,427,360 | 3913282.28 | 34.24% |
| 2014 | మొక్కజొన్న | 1305000 | 1079.6 | 14,088,780 | 169038 | 1.20% |
| 2015 | మొక్కజొన్న | 1135000 | 1054 | 11,962,900 | 677922.6 | 5.67% |
| 2016 | మొక్కజొన్న | 1525000 | 1418 | 21,624,500 | 1633769.74 | 7.56% |
| 2015 ఖరీఫ్ | వరి | 1872500 | 1181.6 | 22,125,460 | 1172164 | 5.30% |
| 2015 రబీ | వరి | 630000 | 1144 | 7,207,200 | 462836 | 6.42% |
| 2016 ఖరీఫ్ | వరి | 2565000 | 1248.4 | 32,021,460 | 1930137.22 | 6.03% |
| 2016 రబీ | వరి | 1755000 | 1341.6 | 23,545,080 | 4228192.91 | 17.96% |
| 2014 | కంది | 700000 | 198 | 1,386,000 | 554 | 0.04% |
| 2015 | కంది | 617500 | 166 | 1,025,050 | 86303 | 8.42% |
| 2016 | కంది | 1212500 | 184 | 2,231,000 | 2327142.63 | 104.31% |
| 2015 | సోయా | 607500 | 418.8 | 2,544,210 | 7701 | 0.30% |
| 2016 | సోయా | 1255000 | 610 | 7,655,500 | 156482.89 | 2.04% |
| 2015 | ఎండు మిరప | 195000 | 1382.4 | 2,695,680 | 237707 | 8.82% |
| 2016 | ఎండు మిరప | 205000 | 1016.4 | 2,083,620 | 200929 | 9.64% |
| 2017 | ఎండు మిరప | 207500 | 1301.6 | 2,700,820 | 2388056 | 88.42% |

ఆధారం: 2016-17 వ్యవసాయ ప్రణాళిక, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వెబ్‌సైట్

## తెలంగాణా రాష్ట్రంలో ప్రధాన పంటలకు గాను రైతులకు అందిన ధరలు - రైతులకు జరిగిన నష్టం

| సంవత్సరం | పంట | మొత్తం ఉత్పత్తి అంచనా (క్వింటాళ్ళలో) | పంట ఉత్పత్తి ఖర్చు క్వింటాలుకు (తెలంగాణా ప్రభుత్వం అంచనా) | కనీస మద్ధతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించినది (క్వింటాలుకు) | ప్రభుత్వ మార్కెట్లకు వచ్చిన పంట (క్వింటాళ్ళు) | ప్రభుత్వ మార్కెట్‌లలో అందిన నమూనా ధర (క్వింటాలుకు) | ఉత్పత్తి ఖర్చుకు అనుగుణంగా చెల్లిస్తే రైతుకు అందే ఆదాయం (కోట్లలో) | రైతులకు జరిగిన నష్టం (కోట్లలో) | కనీస మద్ధతు ధర కన్నా తక్కువకు కొనుగోలు చేసిన పంట (క్వింటాళ్ళలో) | కనీస మద్ధతు ధర కన్నా తక్కువకు కొనుగోలు చేసిన పంట శాతం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 2014 | పత్తి | 18284,400 | 6299 | 4050 | 1776175.18 | 3937 | 1118.81 | 419.53 | 845368.18 | 47.59% |
| 2015 | పత్తి | 18350,550 | 6299 | 4100 | 2557170.21 | 4002 | 1610.76 | 587.41 | 1417998.71 | 55.45% |
| 2016 | పత్తి | 11427,360 | 6299 | 4160 | 3913282.28 | 4953 | 2464.98 | 526.87 | 16814.7 | 0.43% |
| 2014 | మొక్కజొన్న | 14088,780 | 1550 | 1310 | 169038 | 1194 | 26.20 | 6.02 | 127691 | 75.54% |
| 2015 | మొక్కజొన్న | 11962,900 | 1550 | 1325 | 677922.6 | 1394 | 105.08 | 10.56 | 239262.6 | 35.29% |
| 2016 | మొక్కజొన్న | 21624,500 | 1550 | 1365 | 1633769.74 | 1389 | 253.23 | 26.34 | 415626.6 | 25.44% |
| 2015 ఖరీఫ్ | వరి | 22125,460 | 2083 | 1410 | 1172164 | 1508 | 244.16 | 67.41 | 719414 | 61.37% |
| 2015 రబీ | వరి | 7207,200 | 2083 | 1410 | 462836 | 1541 | 96.41 | 25.07 | 320490 | 69.24% |
| 2016 ఖరీఫ్ | వరి | 32021,460 | 2083 | 1470 | 1930137.22 | 1534 | 402.05 | 106.05 | 661212.24 | 34.26% |
| 2016 రబీ | వరి | 23545,080 | 2083 | 1470 | 4228192.91 | 1574 | 880.73 | 215.38 | 1109988.75 | 26.25% |
| 2014 | కంది | 1386,000 | 9805 | 4350 | 554 | 5669 | 0.54 | 0.23 | 10 | 1.81% |
| 2015 | కంది | 1025,050 | 9805 | 4625 | 86303 | 8228 | 84.62 | 13.61 | 2 | 0.00% |
| 2016 | కంది | 2231,000 | 9805 | 5050 | 2327142.63 | 4730 | 2281.76 | 1,181.06 | 462626.6 | 19.88% |
| 2015 | సోయా | 2544,210 | 3500 | 2600 | 7701 | 3519 | 2.70 | -0.01 | 0 | 0.00% |
| 2016 | సోయా | 7655,500 | 3500 | 2775 | 156482.89 | 2579 | 54.77 | 14.41 | 129612.64 | 82.83% |
| 2015 | మిర్చి | 2695,680 | 7500 | 7500 | 237707 | 7508 | 178.28 | -0.19 | 100125 | 42.12% |
| 2016 | మిర్చి | 2083,620 | 7500 | 7500 | 200929 | 10833 | 150.70 | -66.98 | 979 | 0.49% |
| 2017 | మిర్చి | 2700,820 | 7500 | 7500 | 2388056 | 5827 | 1791.04 | 399.40 | 1879536 | 78.71% |

ఆధారం: 2016-17 వ్యవసాయ ప్రణాళిక, కేంద్ర ప్రభుత్వ మద్ధతు ధరలు, సామాజిక ఆర్థిక నివేదిక 2017, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వెబ్‌సైట్

**రాష్ట్రంలో రేషన్ కార్డులు - యూనిట్లు (పౌర సరఫరాల శాఖ వెబ్‌సైట్)**

| క్ర.సం. | విషయం | జాతీయ ఆహార భద్రతా పథకం (ఎన్.ఎఫ్.ఎస్.ఎ.) | | రాష్ట్రం | |
|---|---|---|---|---|---|
| | | కార్డులు | యూనిట్లు | కార్డులు | యూనిట్లు |
| 1. | అంత్యోదయ అన్న యోజన | 5,51,172 | 14,99,134 | 2,888 | 7,931 |
| 2. | ప్రియారిటీ హౌజ్ హోల్డ్ (బి.పి.ఎల్) | 44,58,047 | 1,76,61,275 | 35,59,346 | 83,94,367 |
| 3. | మొత్తం | 51,77,306 | 1,91,62,537 | | |
| 4. | ఎ.ఎ.పి. | | | 4345 | 4,500 |
| **5.** | **మొత్తం** | | | **35,66,579** | **84,06,798** |

– రాష్ట్రంలో ప్రజలకు రేషన్ షాప్‌ల ద్వారా అందించడానికి ప్రతి నెలా అవసరమైన బియ్యం :1,75,178.725 టన్నులు

**– దారిద్ర్య రేఖకు దిగువున వున్న కుటుంబం అంటే (బి.పి.ఎల్)** గ్రామీణ ప్రాంతాలకు 1,50,000, పట్టణ ప్రాంతాలకు 2,00,000, మాగాణి భూమి 3.5 ఎకరాల లోపు, మెట్ట భూమి 7.5 ఎకరాల లోపు అని అర్థం.

**తలసరి ఆదాయం - కొన్ని అంశాలు (రాష్ట్ర ప్రభుత్వ సామాజిక, ఆర్థిక నివేదిక 2017)**

| | | |
|---|---|---|
| 1. | జాతీయ సగటు తలసరి ఆదాయం | 94,178 రూపాయలు |
| 2. | తెలంగాణా రాష్ట్ర సగటు తలసరి ఆదాయం | 1,40,683 రూపాయలు |
| 3. | రాష్ట్ర సగటు కంటే తలసరి ఆదాయం తక్కువ వున్న జిల్లాలు | 27 |
| 4. | ఒక లక్ష రూపాయల కంటే తలసరి ఆదాయం తక్కువ వున్న జిల్లాలు | 18 |
| 5. | జాతీయ సగటు కంటే తలసరి ఆదాయం తక్కువ వున్న జిల్లాలు | 14 |
| 6. | 80 వేల కంటే తలసరి ఆదాయం తక్కువ వున్న జిల్లాలు | 3 |

**జిల్లాల వారీ స్థూల ఉత్పత్తి విలువ (జి.డి.డి.పి.) - కొన్ని అంశాలు**

| క్ర.సం. | జిల్లా పేరు | అతి ఎక్కువ (కోట్లు) | అతి తక్కువ (కోట్లు) |
|---|---|---|---|
| 1. | హైదరాబాద్ | 1,32,380 | – |
| 2. | రంగారెడ్డి | 82,359 | – |
| 3. | మేడ్చల్ – మల్కాజ్‌గిరి | 47,604 | – |
| 4. | సంగారెడ్డి | 31,260 | – |
| 5. | జనగాం | – | 5,756 |
| 6. | వనపర్తి | – | 5,533 |
| 7. | రాజన్న సిరిసిల్లా | – | 5,459 |
| 8. | కొమరంబీం | – | 5,428 |

తెలంగాణా రాష్ట్ర స్థూల వృద్ధి రేటు 19 శాతం వుంటుందని, ప్రభుత్వం చాలా గొప్పలు చెప్పుకుంటున్నది. తెలంగాణా ధనికరాష్ట్రం అని కూడా స్పష్టంగా ప్రకటిస్తున్నది. కానీ పై 3 టేబుల్లను పరిశీలిస్తే రాష్ట్రంలో పేదల సంఖ్య పెరుగుతున్నదని, రేషన్ కార్డుల ద్వారా కోట్లాది మందికి ఒక రూపాయికి కిలో బియ్యం అందించకపోతే ఆయా కుటుంబాలు ఆకలితో అలమటిస్తాయని ప్రభుత్వ గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి.

తలసరి ఆదాయం పరిశీలిస్తే రాష్ట్ర సగటు 1,40,683 రూపాయలని చెప్పుకుంటున్నప్పటికీ, పేదలు, ధనికుల మధ్య, వేరు వేరు జిల్లాల మధ్య తీవ్రమైన అంతరాలు వున్నాయని కూడా కనిపిస్తున్నది. అదే విధంగా 4 జిల్లాల చుట్టూనే 'అభివృద్ధి'ని కేంద్రీకరిస్తూ మిగతా జిల్లాల ఉపాధి అవకాశాల గురించీ, గ్రామీణ కుటుంబాల ఆదాయ భద్రత గురించీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని జిల్లాల స్థూల వుత్పత్తి గణాంకాలు తెలియజేస్తున్నాయి.

## తెలంగాణా రాష్ట్రంలో సాగుదారులు, వ్యవసాయ కూలీలు,ఇతర వృత్తుల వారి శాతం

| క్ర.సం | జిల్లా పేరు | సాగుదారుల శాతం | వ్యవసాయ కూలీల శాతం | ఇతర వృత్తుల వారి శాతం |
|---|---|---|---|---|
| 1 | ఆదిలాబాద్ | 36 | 34 | 30 |
| 2 | కామారెడ్డి | 27 | 43 | 30 |
| 3 | కరీంనగర్ | 17 | 40 | 43 |
| 4 | కుమరంభీం -ఆసిఫాబాద్ | 35 | 39 | 26 |
| 5 | ఖమ్మం | 14 | 59 | 27 |
| 6 | జగిత్యాల | 21 | 33 | 46 |
| 7 | జోగులాంబ - గద్వాల | 26 | 56 | 18 |
| 8 | జనగాం | 30 | 45 | 25 |
| 9 | జయశంకర్ -భూపాలపల్లి | 23 | 62 | 15 |
| 10 | నాగర్ కర్నూల్ | 34 | 42 | 24 |
| 11 | నిజామాబాద్ | 19 | 30 | 51 |
| 12 | నిర్మల్ | 27 | 31 | 42 |
| 13 | నల్గొండ | 20 | 48 | 32 |
| 14 | పెద్దపల్లి | 13 | 46 | 41 |
| 15 | భద్రాద్రి - కొత్తగూడెం | 17 | 51 | 32 |
| 16 | మంచిర్యాల | 13 | 43 | 54 |
| 17 | మేడ్చల్ - మల్కాజ్‌గిరి | 3 | 5 | 92 |
| 18 | మెదక్ | 34 | 42 | 24 |
| 19 | మహబూబ్‌నగర్ | 25 | 42 | 33 |
| 20 | మహబూబాబాద్ | 30 | 50 | 20 |
| 21 | యాదాద్రి - భువనగిరి | 18 | 42 | 40 |
| 22 | రంగారెడ్డి | 16 | 21 | 63 |
| 23 | రాజన్న - సిరిసిల్లా | 22 | 34 | 44 |
| 24 | వికారాబాద్ | 35 | 41 | 24 |
| 25 | వనపర్తి | 21 | 49 | 30 |
| 26 | వరంగల్ అర్బన్ | 10 | 27 | 63 |
| 27 | వరంగల్ రూరల్ | 26 | 53 | 21 |
| 28 | సంగారెడ్డి | 16 | 43 | 41 |
| 29 | సిద్ధిపేట | 31 | 34 | 35 |
| 30 | సూర్యాపేట | 18 | 56 | 26 |
| 31 | హైదరాబాద్ | 2 | 2 | 96 |

## తెలంగాణా రాష్ట్రంలో వివిధ రంగాలలో ఉపాధి పొందుతున్న వారి శాతం

| క్ర.సం. | అంశం | 2013-14 | 2015-16 | | |
|---|---|---|---|---|---|
| | | | గ్రామీణ | పట్టణ | మొత్తం |
| 1. | వ్యవసాయ రంగం | 55.6 | 73.0 | 6.5 | 54.0 |
| 2. | పారిశ్రామిక రంగం | 17.8 | 13.7 | 29.6 | 18.1 |
| 3. | సేవా రంగం | 26.6 | 13.4 | 64.1 | 27.8 |